శుక్రవారం 18-10-2024

# ముందడుగు

దినపత్రిక


సంపుటి: 1, సంచిక: 486 పేజీలు: 4 | ₹6

EPAPER.MUNDADUGU.COM

SIMULTANEOUSLY PUBLISHED FROM HYDERABAD | KARIMNAGAR | WARANGAL | JAGITYAL | KHAMMAM | NALGONDA | MAHABOOBNAGAR | NIZAMABAD

మీ ప్రాంతంలో జరిగే ఏలాంటి సమస్య ఐనా ముందడుగు దృష్టికి తీసుకురండి.. సమస్య పరిష్కారానికి ప్రయత్నం చేద్దాం. మీ ప్రాంతంలో మీరు ముందడుగు పౌర పాత్రికేయుడిగా పనిచెయోచ్చు.. మీ సమస్యలపై స్పందించండి..

Mundadugu whatsapp:
9491114616
email: mundadugu111@gmail.com




రతన్ టాటా 12 వేల వజ్రాల చిత్రం వేలం

మిగతా 2లో



బంగ్లా మాజీ ప్రధాని షేక్ హసీనా అరెస్ట్‌కు వారెంట్..

మిగతా 3లో



బైక్‌పై రాష్‌గా వెళుతున్న యువకుడు

మిగతా 3లో



కుక్క కరిచిన వెంటనే ఇలా చేయండి

మిగతా 4లో

## ఆ ముగ్గురూ నేతలు మూసీ ఒడ్డున ఉంటారా..

### ఉంటామంటే కావాల్సిన వసతులు కూడా కల్పిస్తాం

### మూసీ ప్రజలకు మెరుగైన జీవితం ఇచ్చేందుకు ప్రాజెక్టు

### తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**ముందడుగు హైదరాబాద్:**

మూసీ దుర్గంధంలో మగ్గిపోతున్న వారికి మెరుగైన జీవితం ఇవ్వాలని మూసీనది అభివృద్ధి ప్రాజెక్టు తలపెట్టామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. నగరం మధ్య గుండా నది వెళ్తున్న రాజధాని మరొకటి ఈ దేశంలో లేదు. దాదాపు 300 కి .మీ ప్రవహించే మూసీకి ఎంతో చరిత్ర, విశిష్టత ఉంది. మేం చేపడుతున్నది మూసీ సుందరీకరణ కాదు.. మూసీ నది పునరుజ్జీవం. కొందరు మెదడులో మూసీలో ఉన్న మురికికంటే ఎక్కువ విషం నింపుకొన్నారు. మెదడులో విషం నింపుకొని మూసీ ప్రాజెక్టుపై దుష్ప్రచారం చేస్తున్నారు. మూసీ పరివాహక ప్రజలకు మంచి




జీవితం ఇవ్వాలనేది ఈ ప్రభుత్వ ఆలోచన. మల్లన్న సాగర్, వేమలఘాట్‌లో ఏం జరిగిందో గుర్తు తెచ్చుకోవాలి.

మిగతా 2లో




## పారిశ్రామికవేత్తలకు ఏపీ స్వర్గధామం

### రెడ్ కార్పెట్‌తో స్వాగతం పలుకుతాం

### ఎన్డీయే సీఎంల సమావేశంలో చంద్రబాబు

**ముందడుగు జాతీయం:**


ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు రెడ్ కార్పెట్ స్వాగతం పలుకుతామని, పెట్టుబడి దారులకు ఆంధ్రప్రదేశ్ స్వర్గధామం అని సీఎం చంద్రబాబు పిలుపునిచ్చారు. ఏపీ ఇప్పుడు కొత్త అత్యుత్తమ విధానాలతో ఆహ్వానం పలుకుతోందన్నారు. ప్రధాని మోదీ అధ్యక్షతన చండీగఢ్‌లో ఎన్డీయే సీఎంల కౌన్సిల్ సమావేశం జరిగింది.

మిగతా 2లో

### విమానాలకు బాంబు బెదిరింపులపై

## కేంద్రం సీరియస్

### నో ఫ్లై లిస్ట్‌లో యాడ్ చేయాలని ఆదేశం



**ముందడుగు జాతీయం:**

దేశంలో ఇటీవల భారత విమానయాన సంస్థలకు గత నాలుగు రోజులుగా వరుస బాంబు బెదిరింపులు రావడంతో పలు విమాన సర్వీసులు రూట్ మార్చడంతోపాటు అత్యవసరంగా ల్యాండింగ్ అవుతున్నాయి. ఇలాంటి పనులు చేసే ఆకతాయిల

మిగతా 2లో




### రైల్వే బుకింగ్ సదుపాయం

## 60 రోజులకు కుదింపు

### కేంద్ర రైల్వే శాఖ కీలక నిర్ణయం

**ముందడుగు రైల్వేశాఖ:**

భారతీయ రైలు టికెట్ రిజర్వేషన్లకు సంబంధించి కేంద్ర రైల్వే కీలక నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం ప్రయాణానికి 120 రోజుల ముందుగానే బుకింగ్

మిగతా 2లో

# ఆ ముగ్గురూ నేతలు మూసీ ఒడ్డున ఉంటారా..

(మొదటిపేజీ తరువాయి)
"మూసీ సుందరీకరణ కోసం ప్రణాళికలు రూపొందించామని కేటీఆర్ అనలేదా? అడ్డుకుంటున్న నేతలు 3 నెలలు మూసీ ఒడ్డున జీవించాలి. కేటీఆర్, హరీశ్‌రావు, ఈటల 3 నెలలు మూసీ ఒడ్డున ఉండాలి. వాళ్లు 3 నెలలు అక్కడ ఉంటామంటే కావాల్సిన వసతులు కూడా కల్పిస్తాం. ఆ ముగ్గురూ మూడు నెలలు అక్కడ ఉంటే.. ఈ ప్రాజెక్టును ఆ పేస్తాం. మూసీ పరివాహకంలోనే ఉండి ప్రజల కోసం పోరాడాలి, వారి జీవితం బాగుందని నిరూపించాలి. మూసీ ప్రజల కోసం ఏం చేద్దామో అసెంబ్లీకి వచ్చి సలహాలు ఇవ్వాలి. మూసీ పునరుజ్జీవం కోసం మీ వద్ద ఉన్న ప్రణాళిక చెప్పండి. ప్రతిపక్ష నేతగా కేసీఆర్ అసెంబ్లీకి వచ్చి సూచనలు, సలహాలు ఇవ్వాలి. విపక్ష నేతల సందేహాలు ఏమిటో చెప్పాలి" అని సీఎం ప్రశ్నించారు.

## పారిశ్రామికవేత్తలకు
# ఏపీ స్వర్గధామం

(మొదటిపేజీ తరువాయి)
ఏపీ నుంచి సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, కేంద్ర మంత్రులు జేపీ నడ్డా, అమిత్‌షా, రాజ్‌నాథ్‌సింగ్ , మహారాష్ట్ర, గుజరాత్, మధ్యప్రదేశ్, గోవా, ఒడిశా, మణిపూర్, ఛత్తీస్‌గఢ్, సీఎంలు హాజరయ్యారు.

ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. "ఆంధ్రప్రదేశ్ పూర్తిగా వ్యాపార అనుకూల రాష్ట్రం. కొత్త పాలసీ ఫ్రేమ్‌వర్క్ పరిశ్రమ అనుభవజ్ఞులతో రూపొందించాం. వ్యవస్థాపక స్ఫూర్తి, వ్యాపారాలను పెంపొందించడమే లక్ష్యం. దేశంలోనే అత్యుత్తమ వ్యాపార అనుకూల వ్యవస్థను నిర్మిస్తున్నాం. అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పూర్తి బాధ్యత తీసుకుంటుందని హామీ ఇస్తున్నా. దేశంలో, ఏపీలో పెట్టుబడులకు ఇంతకంటే మంచి సమయం లేదు. ఈ ఉత్తేజకరమైన వృద్ధి ప్రయాణంలో మాతో సహకరించండి. వ్యాపార పరిధిలు, రాష్ట్ర సామర్థ్యం పరస్పరం విస్తరించుకునే అవకాశమిది. ఏపీలో నూతన పెట్టుబడుల కోసం ఎదురుచూస్తున్నాం" అని సీఎం చంద్రబాబు తెలిపారు.



# రతన్ టాటా 12 వేల వజ్రాల చిత్రం వేలం

## ముంబయి కళాకారుడు రూపొందించిన చిత్రం

ముందడుగు జాతీయం:

దేశంలోనే కాకుండా ప్రపంచవ్యాప్తంగా పేరుగాంచిన ప్రముఖ పారిశ్రామికవేత్త రతన్ టాటా మరణం దేశానికి తీరనిలోటు. ఈ సమయంలో ఆయనకు చెందిన ఒక కళాఖండాన్ని వేలం వేయనున్నారు. స్వచ్ఛంద కార్యక్రమాల కోసం 12 వేల వజ్రాలు పొదిగిన ఆ చిత్రాన్ని వేలంలో ఉంచనున్నారు. ముంబయికి చెందిన కళాకారుడు శైలేశ్ ఆచ్రేకర్ 12వేల వజ్రాలతో రతన్ టాటా చిత్రాన్ని రూపొందించారు. డిసెంబర్ 28న ఆయన పుట్టినరోజున బహూకరిద్దామని భావించారు. కానీ ఈలోపే అక్టోబర్ 9న టాటా తుదిశ్వాస విడిచిన సంగతి తెలిసిందే. "రతన్‌జీ గౌరవార్థం ఆయనకు ఏదైనా కానుకగా ఇవ్వాలని ఆలోచన రాగానే.. దీనిని ప్రత్యేకంగా తీర్చిదిద్దాను. అందుకు ఆరు నెలల సమయం పట్టింది. పుట్టినరోజు నాడు ఆయన్ను వ్యక్తిగతంగా కలిసి, ఈ బహుమతి ఇద్దామనుకున్నాను. కానీ ఆయన మరణంతో నా కల నెరవేరలేదు" అని విచారం వ్యక్తచేశారు.

## విమానాలకు బాంబు బెదిరింపులపై
# కేంద్రం సీరియస్

(మొదటిపేజీ తరువాయి)
ఆటకట్టించేందుకు కఠిన చర్యలు తీసుకొనే దిశగా పౌర విమానయానశాఖ సన్నద్ధమవుతున్నట్లు సీనియర్ అధికారి తెలిపారు.

గత నాలుగు రోజుల్లో 20పైగా విమానాలకు బాంబు బెదిరింపులు వచ్చాయి. వీటిలో జాతీయ, అంతర్జాతీయ విమానాలు కూడా ఉన్నాయి. వీటిపై చేపట్టిన విచారణలో అవన్నీ నకిలీవని తేలాయి. దీంతో ఇలాంటి పనులు చేసే ఆకతాయిలను అడ్డుకొనేందుకు పౌర విమానయానశాఖ నడుంబిగించింది. వారిని నో ఫ్లై లిస్ట్‌లో యాడ్ చేయాలని చూస్తోంది. అంతే కాదు అలాంటి వారికి కఠిన శిక్షలు వేసేలా 'బ్యూరో ఆఫ్ సివిల్ ఏవియేషన్ సెక్యూరిటీ'లో మార్పులు తీసుకురావాలని యోచిస్తోంది. ఈ నిబంధనల్లో మార్పులు చేసేందుకు అభిప్రాయాలను సేకరిస్తోంది. విమానంలో వికృత చేష్టలకు పాల్పడిన వారికి వ్యతిరేకంగా పలు నిబంధనలు ఉన్నాయి. అయితే సోషల్‌మీడియా నుంచి వచ్చే బాంబు బెదిరింపులు లాంటి సందర్భాలు ఎదురైతే శిక్షించేందుకు ఎలాంటి నిబంధనలు లేవు. తరచూ ఈ తరహా ఘటనలు ఎదురవుతున్న నేపథ్యంలో వీటి కోసం ప్రత్యేక నిబంధనలు తీసుకొచ్చేందుకు కేంద్రం చూస్తోంది.

## రైల్వే బుకింగ్ సదుపాయం
# 60 రోజులకు కుదింపు
## కేంద్ర రైల్వే శాఖ కీలక నిర్ణయం

(మొదటిపేజీ తరువాయి)
చేసుకునే సదుపాయం ఉండగా దానిని 60 రోజులకు కుదించింది. ఇందుకోసం ఐఆర్‌సీటీసీ నిబంధనల్లో మార్పులు చేసింది. 2024 నవంబర్ 1 నుంచి కొత్త నిబంధన అమల్లోకి రానుంది. అయితే, ఇప్పటికే బుకింగ్ చేసుకున్న వారికి మాత్రం ఎటువంటి ఇబ్బంది ఉండదని రైల్వే వర్గాలు పేర్కొన్నాయి.

కొత్త నిబంధన నవంబర్ 1 నుంచి అమల్లోకి రానున్నప్పటికీ.. అక్టోబర్ 31 వరకు బుకింగ్ చేసుకునే వారికి పాత నిబంధన వర్తిస్తుంది. తాజ్ ఎక్స్‌ప్రెస్, గోమతి ఎక్స్‌ప్రెస్ వంటి రైళ్ల బుకింగ్‌లో ఎటువంటి మార్పూ లేదు. ఇప్పటికే వాటిలో బుకింగ్ వ్యవధి తక్కువగా ఉంది. ఇక విదేశీ పర్యటకులు మాత్రం 365 రోజుల ముందుగానే టికెట్ బుకింగ్ చేసుకునే అవకాశం ఉండగా.. ఇందులోనూ ఎలాంటి మార్పూ లేదు. ఇదిలా ఉంటే, గతంలోనూ రైల్వే ముందస్తు బుకింగ్ ప్రయాణానికి 60 రోజుల ముందే ఉండేది. దానిని 120 రోజులకు పెంచిన భారతీయ రైల్వే.. తాజాగా మళ్లీ మునుపటి వ్యవధికే మార్పు చేస్తూ నిర్ణయం తీసుకుంది. తాజా నిర్ణయం నేపథ్యంలో ఐఆర్‌సీటీసీ షేరు విలువ 2 శాతం మేర క్షీణించి రూ.873 వద్ద ట్రేడవుతోంది. గడువు కుదింపు వల్ల ఆ మేర క్యాన్సిలేషన్లు తగ్గి ఐఆర్‌సీటీసీకి ఆదాయం తగ్గే అవకాశం ఉండడమే దీనికి కారణమని అనలిస్టులు చెబుతున్నారు.

## జాతీయ విద్యావిధానాన్ని
# అమలు చేస్తాం

ముందడుగు:

రాష్ట్రంలో జాతీయ నూతన విద్యావిధానాన్ని(ఎన్‌ఈపీ) అమలు చేస్తామని తెలంగాణ ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ వీ బాలకిష్టారెడ్డి చెప్పారు. ప్రపంచంతో తెలంగాణ విద్యార్థులు పోటీ పడాలంటే సిలబస్‌లో కూడా మార్పులు చేయాల్సిందేనని స్పష్టం చేశారు. ఎన్‌ఈపీ అమలు, యూజీసీ గైడ్‌లైన్స్ పాటిస్తేనే కేంద్రం రాష్ట్రానికి నిధులిచ్చే పరిస్థితి ఉంటుందని పేర్కొన్నారు. ఎన్‌ఈపీని దశలవారీగా అమలుచేస్తామని చెప్పారు. హైదరాబాద్ మాసబ్‌ట్యాంకులోని ఉన్నత విద్యామండలి కార్యాలయం లో గురువారం చైర్మన్‌గా ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డి, వైస్ చైర్మన్‌గా ప్రొఫెసర్ పురుషోత్తం బాధ్యతలు స్వీకరించారు.

ముందడుగు
శుక్రవారం, 18-10-2024, హైదరాబాద్

# బంగ్లా మాజీ ప్రధాని షేక్ హసీనా అరెస్ట్‌కు వారెంట్..

## నవంబర్ 18లోగా హజరుకావాలని ఆదేశం



**ముందడుగు జాతీయం:**

బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనాకు బంగ్లాదేశ్ ఇంటర్నేషన్ క్రైమ్ ట్రైబ్యునల్ గురువారం అరెస్ట్ వారెంట్లు జారీ చేసింది. హసీనాతో పాటు అరెస్టు వారెంట్లు జారీ అయిన వారిలో అవామీ లీగ్‌కు చెందిన పలువురు నాయకులు సైతం ఉన్నారు. విద్యార్థుల ఉద్యమం నేపథ్యంలో జరిగిన మారణహోమం, ఇతర నేరారోపణలపై క్రైమ్ ట్రైబ్యునల్‌లో పిటిషన్లు దాఖలయ్యాయి. ఈ మేరకు నిందితులను అరెస్ట్ చేయాలని కోరుతూ ప్రాసిక్యూషన్ దాఖలు చేసిన రెండు పిటిషన్లపై జస్టిస్ మహ్మద్ గోలం ముర్తాజా మజుందార్ నేతృత్వంలోని ధర్మాసనం ఈ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ విషయాన్ని చీఫ్ ప్రాసిక్యూటర్ మహ్మద్ తాజుల్ ఇస్లాం వెల్లడించారు. నవంబర్ 18లోగా షేక్ హసీనా సహా మొత్తం 46 మందిని అరెస్ట్ చేసి హాజరు పరచాలని ధర్మాసనం అధికారులను ఆదేశించింది.

# పాకిస్తాన్‌కు అనుకూలంగా నినాదాలు చేస్తావా..

## జాతీయ జెండాకు సెల్యూట్.. భారత్ మాతాకీ జై నినాదాలు..

## నిందితుడికి మధ్యప్రదేశ్ హైకోర్టు ఆదేశం


**ముందడుగు మధ్యప్రదేశ్:**



పొరుగుదేశం పాక్ అనుకూల నినాదాలు చేసిన వ్యక్తికి బెయిల్ మంజూరు సందర్భంగా మధ్యప్రదేశ్ హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. అతడిలో దేశభక్తిని పెంపొందించాలనే ఉద్దేశంతో ఈ కేసు విచారణ ముగిసేవరకు పోలీస్‌స్టేషన్‌లో జాతీయ జెండాకు సెల్యూట్ చేయాలని, 'భారత్ మాతాకీ జై' అని నినాదాలు చేయాలని ఆదేశించింది. నెలలో రెండుసార్లు ఇలా చేయాలంటూ జస్టిస్ డీకే పలివాల్ నేతృత్వంలోని ధర్మాసనం షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. భోపాల్‌లోని మిస్రోడ్ పోలీస్ స్టేషన్ పరిధిలో నివాసం ఉండే ఫైజల్ అలియాస్ ఫైజాన్ ఈ ఏడాది మే నెలలో పాక్ అనుకూల నినాదాలు చేశారన్న కారణంతో పోలీసులు అరెస్ట్ చేశారు. భారత్‌ను అగౌరవపరుస్తూ.. పాక్ అనుకూల నినాదాలు చేస్తున్న వీడియో ఆధారంగా ఐపీసీలోని వివిధ సెక్షన్ల కింద వర్గాల మధ్య చిచ్చు, దేశ సమగ్రతను దెబ్బతీసేలా వ్యవహరించడం వంటి అభియోగాలను మోపారు. తాజాగా ఈ కేసు విచారణ సందర్భంగా రూ. 50వేలు పూచీకత్తుపై ఫైజాన్‌కు మధ్యప్రదేశ్ హైకోర్టు షరతులతో కూడిన బెయిల్‌ను మంజూరుచేసింది.

# బాలుడి ప్రాణం తీసిని డీజే సౌండ్

## డ్యాన్స్ చేస్తూనే కుప్పకూలిన బాలుడు



**ముందడుగు మధ్యప్రదేశ్:**

మధ్యప్రదేశ్‌లోని భోపాల్‌లో స్థానిక పండుగ వేడుకలో నిర్వాహకులు డీజే సౌండ్ ఏర్పాటు చేశారు. అందరూ ఉత్సాహంగా కేరింతలు కొడుతూ గంతులు వేస్తున్నారు. అక్కడే ఉన్న సమర్ బిల్లోర్ అనే బాలుడి(13)కి కూడా ఊపు వచ్చింది. ఏ మాత్రం ఆలస్యంగా చేయకుండా వారి మధ్యలోకి దూరి ఉత్సాహంగా డ్యాన్స్ చేస్తున్నాడు. అయితే డీజే సౌండ్‌కి బాలుడి గుండె తట్టుకోలేకపోయింది. అక్కడికక్కడే ప్రాణాలు వదిలాడు. ఇంత జరిగినా మిగతా వారు డ్యాన్స్ చేస్తూనే ఉన్నారు. బాలుడి తల్లి గమనించి.. సౌండ్ ఆపమని ప్రాధేయపడినా ఎవరూ పట్టించుకోలేదు. వెంటనే తల్లిదండ్రులు ఆస్పత్రికి తరలించారు. కానీ అప్పటికే బాలుడు చనిపోయినట్లు వైద్యులు తెలిపారు. డీజే సౌండ్ కారణంగా గుండె పోటు వచ్చి ప్రాణాలు పోయాయని డాక్టర్లు చెప్పారు. దీంతో ఆ తల్లిదండ్రులు కన్నీరుమున్నీరుగా విలపించారు. డీజే సౌండ్ ఎక్కువగా ఉండడంతోనే తన కొడుకు ప్రాణాలు పోయాయని సమర్ తండ్రి కైలాష్ బిల్లోర్ ఆవేదన వ్యక్తం చేశాడు. తన కొడుకు మృతికి డీజేనే కారణమని ఆరోపించాడు.

# బైక్‌పై రాష్‌గా వెళుతున్న యువకుడు

## అడ్డుకున్నందుకు వృద్ధుడిని కొట్టిచంపిన వైనం

**ముందడుగు హైదరాబాద్:**



కొంతమంది యువకుల ఆగడాలకు అడ్డూ అదుపూ లేకుండా పోతుంది. వారి ప్రవర్తన వల్ల సాధారణ జనాలు ఇబ్బందులు పడుతున్నారు. వారి ఆగడాలను అడ్డుకునేందుకు ప్రయత్నిస్తే ప్రాణం తీసేందుకు కూడా వెనకాడటం లేదు. ఇలాంటి ఘటననే తాజాగా అల్వాల్ పరిధిలో చోటుచేసుకుంది. బైకుపై రాష్ గా వెళ్తున్న యువకుడిని ఓ వృద్ధుడు అడ్డుకున్నాడు. అడ్డుకున్న వృద్ధుడిపై అమానుషంగా దాడి చేశాడు. యువకుడి దాడిలో తీవ్ర గాయాల పాలైన వృద్ధుడిని చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఆ వృద్ధుడు ప్రాణాలు వదిలాడు. బైక్ పై ర్యాష్ గా వెళ్తున్న యువకున్ని, నెమ్మదిగా వెళ్ళమని చెప్పిన పాపానికి ఆంజనేయులు అనే వృద్ధుడిని దారుణంగా కొట్టి హతమార్చాడు.

నాకే ఎదురు చెపుతావా అంటూ.. వృద్ధుడిపై దారుణంగా దాడి చేసి చితకబాదాడు ఓ యువకుడు. కింద పడిపోవడంతో వృద్ధుడి తలకు బలమైన గాయం తగిలింది. ఆంజనేయుల్ని బ్రతికించేందుకు లక్షలు ఖర్చుపెట్టినా ప్రాణం దక్కలేదు. తన తండ్రి పై దాడి చేసి మృతికి కారణమైన యువకుడిపై చర్యలు తీసుకోవాలని ఆంజనేయులు కొడుకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు వృద్ధుడి మృతికి కారణమైన యువకున్ని అరెస్ట్ చేసి రిమాండ్ తరలించారు.

ముందడుగు
శుక్రవారం, 18-10-2024, హైదరాబాద్

## రూ.1,200 కోట్ల కుంభకోణంలో
# ఐపీఎస్ అధికారిణీ
### కేసు నమోదు చేసిన సిబిఐ



**ముందడుగు మహారాష్ట్ర:**

ఓ ఐపీఎస్ అధికారిణి భారీ కుంభకోణం కేసు దర్యాప్తులో ఫోర్జరీ, నేరపూరిత కుట్రకు పాల్పడినట్లు ఆరోపణలు వచ్చాయి. సీఐడీ దర్యాప్తులో ఇది బయటపడింది. ఈ నేపథ్యంలో సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (సీబీఐ) ఆమెపై కేసు నమోదు చేసింది. మహారాష్ట్రలోని జల్గావ్‌లో ఉన్న భైచంద్ హీరాచంద్ రైసోని క్రెడిట్ సొసైటీలో రూ.1,200 కోట్ల కుంభకోణం వెలుగుచూసింది. ఫిక్స్‌డ్ డిపాజిట్లపై అధిక వడ్డీ పేరుతో వందలాది వ్యక్తులను ఆ సంస్థ మోసం చేసినట్లు ఆరోపణలు వచ్చాయి. 2020 నుంచి 2022 వరకు ఆర్థిక నేర విభాగం డీసీపీగా ఉన్న ఐపీఎస్ అధికారిణి భాగ్యశ్రీ నవ్‌టేక్ ఈ స్కామ్‌పై ఏర్పాటైన ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్)కు నేతృత్వం వహించారు. అయితే ఒకే రోజు ఒకే నేరం కింద మూడు కేసులు నమోదు చేయడం, ఫిర్యాదుదారులు హాజరుకాకుండానే వారి సంతకాలను ఫోర్జరీ చేయడం, తప్పుడు పత్రాలు సృష్టించడంలో ఆమె ప్రమేయం ఉన్నట్లు సీఐడీ విచారణలో వెల్లడైంది. దీంతో సీఐడీ నివేదిక ఆధారంగా ఈ వ్యవహారంపై కేసు నమోదు చేయాలని పూణె పోలీసులను మహారాష్ట్ర హోంశాఖ ఆదేశించింది.

మరోవైపు 2020లో ఈ కుంభకోణం కేసును సీబీఐకి బదిలీ చేశారు. దీంతో 12 బ్యాంకులను మోసం చేసినందుకు ఢిల్లీకి చెందిన కంపెనీ డైరెక్టర్లపై అవినీతి, చీటింగ్ కేసు నమోదైంది. అలాగే ఈ స్కామ్‌పై దర్యాప్తులో ఫోర్జరీ, తప్పుడు పత్రాలు సృష్టించడం వంటి నేరపూరిత కుట్రకు పాల్పడినట్లు ఆరోపణలున్న ఐపీఎస్ అధికారిణి భాగ్యశ్రీ నవ్‌టేక్‌పై కేసు నమోదు చేసినట్లు సీబీఐ గురువారం ప్రకటించింది. భారత శిక్షాస్మృతిలోని 120బీ, 466, 474, 201 సెక్షన్లకు సంబంధించి ఆమెపై అభియోగాలు మోపినట్లు పేర్కొంది.

# కుక్క కరిచిన వెంటనే ఇలా చేయండి

### రేబిస్ వచ్చే ప్రమాదం తగ్గుతోంది.. ఈ పనులు తక్షణమే చేయండి

**కుక్కలు అంటేనే వణికిపోయే రోజులు వచ్చాయి.. పల్లెల నుంచి పట్నాల వరకు వీధి కుక్కల బెడద మరీ ఎక్కువైపోయింది. చిన్నపిల్లల నుంచి వృద్ధుల వరకు కుక్కలు దాడులు పెరిగిపోతూనే ఉన్నాయి. ప్రతిరోజూ ఎంతో మంది కుక్క కాటుకు గురవుతున్నారు. ఈ కుక్క కాటు ఒక్కోసారి ప్రమాదకరంగా మారుతుంది. అది రేబిస్‌గా మారి ప్రాణాలను కూడా తీస్తుంది. కాబట్టి కుక్క కరిచిన వెంటనే ఏం చేయాలో ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలి.**

**ముందడుగు ప్రత్యేకం:**



రేబిస్ అనేది కుక్క, పిల్లి, నక్క, డేగ కురవడం వల్ల కలిగే సమస్య. రేబిస్ నివారణపై అవగాహన పెంచడానికి ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 28 న ప్రపంచ రేబిస్ దినోత్సవం నిర్వహించుకుంటారు. మొదటి రేబిస్ వ్యాక్సిన్ రూపొందించిన ఫ్రెంచ్ జీవశాస్త్రవేత్త లూయిస్ పాశ్చర్ మరణించిన సందర్భంగా ఈ ప్రత్యేక దినోత్సవాన్ని నిర్వహించుకుంటారు. ఇంట్లోని పెంపుడు జంతువులు కరవడం, వీధి కుక్కలు, పిల్లి కరుస్తున్న సంఘటనలు కూడా ఎక్కువగానే ఉన్నాయి. వాటికి చేయనప్పుడు రేబిస్ వచ్చే అవకాశం పెరుగుతుంది.

### కుక్క కరిస్తే...

కుక్క కరిచిన తర్వాత గాయాన్ని సబ్బుశుభ్రం చేయండి. దుమ్ము, బ్యాక్టీరియా, లాలాజలాన్ని తొలగించడానికి ఆ గాయాన్ని లిక్విడ్ సోప్‌తో పరిశుభ్రం చేయాలి. కుక్క కాటు వల్ల రక్తస్రావం అవుతుంటే పరిశుభ్రమైన వస్త్రంతో మెత్తగా ఒత్తి ఉంచాలి.

### ఈ పనులు చేయొద్దు

కుక్క కరవగానే హైడ్రోజన్ పెరాక్సైడ్ లేదా ఆల్కహాల్ పోయడం వంటి పనులు చేయరాదు. ఎందుకంటే ఇవి గాయాన్ని మరింత చికాకు పెడతాయి. మీరు కుక్క కాటుకు గురైనప్పుడు, టెటనస్ ఇంజెక్షన్ తీసుకోవడం అవసరం. రేబిస్ వ్యాక్సిన్ ఐదు డోసుల్లో ఇస్తారు. ఇది సాధారణంగా కాటు వేసిన రోజు ఒకటి ఇస్తారు. తరువాత కాటు వేసిన మూడోవ రోజు, ఏడో రోజు, పద్నాలుగో రోజు, 30 వ రోజు ఇస్తారు.

### రేబిస్ లక్షణాలు

కుక్క కరిచిన తరువాత రేబిస్ ఎప్పుడైన తన లక్షణాలను బయటపెడుతుంది. అంతవరకు వేచి ఉండకుండా ముందే రేబిస్ ఇంజెక్షన్లు తీసుకోవడం చాలా అవసరం. రేబిస్ సోకిన తరువాత జ్వరం, తలనొప్పి వంటివి వస్తూ పోతాయి. మెదడుకు సమస్య మొదలవుతుంది. మెనింజైటిస్ వస్తుంది. దీని వల్ల నిద్రలేమి, మానసిక ఆందోళన, మతిస్థిమితం కలగడం, భయభ్రాంతులు కలగడం, పాక్షికంగా పక్షవాతం రావడం వంటివి జరుగుతాయి. కేవలం కుక్క కరిస్తేనే కాదు, దాని లాలాజలం వల్ల రేబిస్ వచ్చే అవకాశం ఉంది. ఆ కుక్కకు రేబిస్ ఉంటే దాని లాలాజలం ద్వారా ఎదుటి జీవులకు రేబిస్ సోకుతుంది. ప్రపంచవ్యాప్తంగా కేవలం రాబిస్ వల్లే ఏటా 59,000 మంది మరణిస్తున్నారు. ముఖ్యంగా వేసవి కాలంలోనే కుక్క కాటు సంఘటనలు ఎక్కువగా నమోదవుతున్నాయి.

# బిక్షాటనలో, వెట్టిచాకిరిలో మగ్గుతున్న బాల్యం...

నేటి బాలలే రేపటి దేశానికి మార్గదర్శకులు అనే నినాదానికి మసకబారిపోతున్న పరిస్థితి రాజధాని నగరంలోనే కాకుండా అనేక జిల్లాలలో, ముఖ్య నగరాలలో రోడ్ల మీదనే బిక్షాటన చేస్తున్న బాలలే కనిపిస్తున్నారు. ఆట పాటలతో విద్యను అభ్యసించాల్సిన చిన్నారులు రోడ్లమీద బిక్షాటన చేస్తున్న పరిస్థితులు ఉన్నాయి. అమ్మ నాన్నల లాలింపులతో, గారాలతో ఎంతోఅపురూపంగా గడిచిపోవాల్సినబాల్యంకొందరిబెగ్గింగ్‌మాఫియావలన మరికొంత తల్లిదండ్రుల ప్రోద్బలంతో వాళ్ళ జీవితాల పాలిట శాపంగా మారుతున్నాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బాల కార్మికుల వ్యవస్థను నిర్మూలించడానికి అనేక పథకాలు, చట్టాలు తీసుకొచ్చాయి. కానీ పేపర్ వరకే పరిమితం అయ్యాయి, ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ప్రతి రోజు ప్రతి ప్రాంతాన్ని నిరంతరం పర్యవేక్షణ కొనసాగితే బిక్షాటన చేసే చిన్నారులకు, చదువుకోవాల్సిన వయస్సులో వివిధ పనులు చేస్తున్న చిన్నారులకు విముక్తి లభిస్తుంది. బిక్షాటన చేస్తున్న చిన్నారులను ప్రభుత్వ హోమ్ లకు తరలించి అక్కడే వారికి ఆశ్రయం అందించి ఆహారం, వైద్య సౌకర్యాలు కలిపించి, విద్యను అభ్యసించే అవకాశాన్ని కలిపించాలి. ప్రభుత్వానికి ఎంత బాధ్యత ఉందో సమాజములో ప్రతి పౌరునికి బాధ్యత కూడా అంతే ఉంది.

డాక్టర్. వై. సంజీవ కుమార్,
ఫౌండర్ & ప్రెసిడెంట్, స్కై ఫౌండేషన్.
9393613555, 9493613555.



ముందడుగు
శుక్రవారం, 18-10-2024, హైదరాబాద్



# శాసించడానికి వస్తున్న పుష్పరాజ్

దేశంలోని సినీ ప్రేమికులంతా విడుదలకోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్న సినిమాల్లో 'పుష్ప 2' ఒకటి. అల్లు అర్జున్‌ని పాన్ ఇండియా స్టార్‌గా నిలబెట్టిన 'పుష్ప'కు సీక్వెల్‌గా వస్తున్న ఈ చిత్రం డిసెంబర్ 6న విడుదల కానుంది. అంటే.. సరిగ్గా 50రోజుల్లో పుష్పరాజ్ మళ్లీ వెండితెరపై ప్రత్యక్షం కానున్నాడన్నమాట. ఈ సందర్భంగా బన్నీ మాసివ్ లుక్‌తో ఉన్న పోస్టర్‌ని మేకర్స్ విడుదల చేశారు. సింహాసనాన్ని అధిష్టించిన పుష్పరాజ్‌ని ఈ పోస్టర్‌లో చూడొచ్చు. పుష్పరాజ్ రూల్‌కి కౌంట్‌స్టార్ట్ అయ్యిందని, ఇందులోని ప్రతి సన్నివేశం గూజ్‌బంప్స్ తెప్పిస్తుందని, ప్రేక్షకుల ఊహలకు అందని స్థాయిలో సినిమా ఉండబోతున్నదని మేకర్స్ తెలిపారు. దర్శకుడు సుకుమార్ అత్యంత ప్రతిష్టాత్మకంగా, ఏ విషయంలోనూ రాజీ పడకుండా సినిమాను తెరకెక్కిస్తున్నారనీ, తొలిపార్ట్‌ని తలదన్నేలా ఆయన టేకింగ్ ఉంటుందని, దేవిశ్రీ సంగీతం, మిరోస్లా క్యూబా బ్రోజెక్ ఛాయాగ్రహణం ఈ సినిమాకు హైలైట్ కానున్నాయని మేకర్స్ తెలిపారు. పోస్ట్ ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. రష్మిక మందన్న కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రంలో ఫహాద్ ఫాజిల్, ధనుంజయ, సునీల్, అనసూయ భరద్వాజ్ తదితరులు ఇతర పాత్రధారులు.



# ప్రభాస్ ఫౌజీలో పాపులర్ మలయాళ భామ.. క్రేజీ టాక్‌లో నిజమెంత..?

గ్లోబల్ స్టార్ యాక్టర్ హను రాఘవపూడి (Hanu Raghavapudi)ప్రభాస్ (Prabhas) కాంబినేషన్‌లో సినిమా వస్తుందని తెలిసిందే. `ఫౌజీ`(Fauji) టైటిల్‌తో రాబోతున్న ఈ చిత్రంలో ఇమాన్వీ (Imanvi) ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. తాజాగా ఈ సినిమాకు సంబంధించిన ఆసక్తికర వార్త నెట్టింట హల్ చల్ చేస్తోంది. పాపులర్ మలయాళ భామ నమితా ప్రమోద్ ఈ మూవీలో సెకండ్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో కనిపించబోతున్నట్టు వార్తలు వస్తున్నాయి. దీనిపై మేకర్స్ నుంచి అధికారిక ప్రకటన రాలేదు. నమితా ప్రమోద్ ఇప్పటికే తెలుగులో చుట్టాలబ్బాయి, కథలో రాజకుమారి సినిమాల్లో నటించింది. మరి ప్రభాస్ సినిమాపై మేకర్స్ ఏదైనా క్లారిటీ ఇస్తారేమో చూడాలి. ఫౌజీ హనురాఘవపూడి కెరీర్‌లోనే అత్యంత భారీ బడ్జెట్‌తో తెరకెక్కనున్నట్టు ఇన్‌సైడ్ టాక్. ఈ మూవీలో ప్రభాస్ ఒక సైనికుడి పాత్ర పోషిస్తున్నాడని ఇన్‌సైడ్ టాక్. సీతారామం, రాధేశ్యామ్ లైన్‌లో వింటేజ్ బ్యాక్‌డ్రాప్‌లో ఫౌజీ సాగనుందట. ప్రభాస్ ప్రస్తుతం ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో సలార్ 2, సందీప్ రెడ్డి వంగా డైరెక్షన్‌లో స్పిరిట్, మారుతి డైరెక్షన్‌లో రాజాసాబ్ సినిమాలు చేస్తున్నాడు.